క్లుప్తంగా

సురక్ష శిబిరంలో 238 మందికి వైద్య సేవలు

దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు ప్రారంభించారు. ప్రభుత్వ వైద్యులు అమూల్య, సుచరిత, షాహీనా, వాసు తదితరులు పాల్గొని 238 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు, ఉప సర్పంచ్ కోట కొండలు, పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర హృదయంతో ప్రార్థించాలి

ఫాదర్ వైఎల్ మర్రెడ్డి



రెంటచింతల: తపస్సు కాల దీక్ష తీసుకున్న మాలధారులు పవిత్ర హృదయంతో యహోవాదేవుని కుమారుడైన ఏసుక్రీస్తును ప్రార్థించాలని స్థానిక కానుకమాత చర్చి విచారణ గురువులు రెవ.ఫాదర్ ఏరువ లూర్దు మర్రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించిన గ్రామంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న పలు మందిరాల వద్ద ప్రత్యేక ప్రార్థనలలో భాగంగా 14 స్థలాల కార్యక్రమంలో ఫాదర్ మర్రెడ్డి భక్తులకు తపస్సు కాలం విశిష్టతను వివరించారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు అంతిమ ఘడియలలో శిలువ వేయబడి పడిన కష్టాలను క్రైస్తవులు స్మరించుకుంటూ 40 రోజుల పాటు ఉపవాస దీక్షలను తీసుకుని నిండు హృదయంతో ఉపవాసం, ప్రార్థన, దాన ధర్మాలు చేయాలన్నారు. మాలధారులు మార్చి 31వ తేదీ వరకు 40 రోజుల పాటు ఈ తపస్సుకాల ప్రార్థనలలో భాగంగా ప్రతి బుధ, శుక్రవారాలలో సాయంత్రం నిర్వహిస్తున్న ఏసుక్రీస్తు శిలువ ధ్యానం గుర్తుచేస్తు 14 స్థలాల పాట్లను స్మరించుకుంటూ ప్రార్థనలలో పాల్గొనాలన్నారు. సహాయ గురువులు ఫాదర్ అగస్టీన్, మఠ కన్యలు, చర్చి పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా జీవన విధానం ఉండాలి



కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో 'ప్రకృతి ఆధ్యాత్మికం' పేరుతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని సాక్షి ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత పర్యావరణ వేత్త కొమెర అంకారావు (జాజి) శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. పర్యావరణం ప్రమాదంలో పడిందని రుతువులు గతి తప్పుతున్నాయని ప్రతి ఒక్కరు ప్రాథమిక విధులను గుర్తెరిగి నడచుకోవాలని చెట్లను పెంచాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు కోరారు. వర్షాకాలంలో పడే వర్షాలతోనే భూగర్భ జలాల పరిరక్షణ జరుగుతుందని, వర్షాలు పడకపోవడానికి అడువుల విస్తీర్ణం తగ్గడంతో పాటు వాతావరణ కాలుష్యమే ప్రధాన కారణమని ప్రతి ఒక్కరు పర్యావరణహితాన్ని కోరే జీవన విధానాన్ని అలవర్చుకోవడంతో పాటు చెట్లను పెంచాలని విన్నవించారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



సత్తెనపల్లి: పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో దాత అచ్చి అనిల్‌కుమార్, లిఖిత దంపతుల సహకారంతో అచ్చి శ్రీనివాసరావు 13వ వర్ధంతి సందర్భంగా అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన నిరుపేద మహిళలకు నిత్యావసర సరుకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు మోదుగుల బాబ్జీ కుమార్ మాట్లాడుతూ అమ్మ చేయూత సొసైటీ సేవలు అద్భుతం అని కొనియాడారు. అమ్మ చేయూత ద్వారా ఎంతో మంది పేదలకు భోజనం, నిత్యావసర సరుకులు అందిస్తున్నారాని అన్నారు. అమ్మ చేయూత సొసైటీకి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, ట్రస్ట్ సభ్యులు రత్తయ్య, హరే కృష్ణ, అంకమ్మరావు, శివ, నీలయ్య, టైలర్ జానీ, చిన్న షరీఫ్ పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచేలా...

- అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా తంగెడ
- రూ.35.62 కోట్ల సంక్షేమం
- రూ.10.81 కోట్ల అభివృద్ధి





నాడు–నేడు ద్వారా ఆధునీకరణ చేసిన ప్రభుత్వ పాఠశాల

దాచేపల్లి : చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిన తంగెడలో చరిత్రలో చెప్పుకునేలా అభివృద్ధి, సంక్షేమ పథకాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొనసాగించింది. 101 బావులు, 101 దేవాలయాలు ఈ గ్రామంలో మాచిరాజు ప్రభువులు నిర్మించి చరిత్ర పుటల్లో నిలిస్తే... రూ.50.43 కోట్ల సంక్షేమం, అభివృద్ధితో ఈ గ్రామాన్ని మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చరిత్రలో నిలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో నీరు–చెట్టు ద్వారా అక్రమంగా కోట్లాది రూపాయలు టీడీపీ నేతలు దండుకుంటే..వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అంటే ఇలా ఉంటుందని చేసి చూపించింది.

అభివృద్ధి, సంక్షేమ పథకాల అడుగుల సవ్వడితో దాచేపల్లి మండలం తంగెడ గ్రామం మురిసిపోతుంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.35.62 కోట్ల మేర సంక్షేమం అందించగా రూ.10.81 కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయి. నభూతో న భవిష్యతిలా ఈ గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుంది.

గడప గడప సంక్షేమం..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రతి గడపకి చేరాయి. వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేన అనే భేదం లేకుండా పథకాల ద్వారా లబ్ధి పొందారు. తంగెడ గ్రామ జనాభా 8,534 ఉండగా, 5,489 మంది ఓటర్లు ఉన్నారు. ఈ గ్రామంలో రూ.35,62,61,676 విలువ చేసే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి. 488మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు అందించారు.

గ్రామంలో అభివృద్ధి ఇలా..

- రూ.35 లక్షలతో గ్రామ సచివాలయం భవనం నిర్మాణం.
- రూ.23 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించారు.
- రూ.1.53 కోట్లతో నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించారు.
- రూ.1.10 కోట్లతో ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు పైపులైన్ నిర్మాణం.
- రూ.95 లక్షలతో సిమెంట్ రోడ్లు.
- రూ.4 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం.
- రూ.2 కోట్లతో గ్రామం మొత్తం డ్రైనేజీల నిర్మాణం.
- రూ.30 లక్షలతో పలు కాలనీల్లో గ్రావెల్ రోడ్లు, పొలంబాటలు నిర్మాణం.
- రూ.35 లక్షలతో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టారు.



తంగెడ గ్రామ సచివాలయం పరిపాలనా భవనం



నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్



గ్రామంలోని కోటగొడ సెంటర్‌లో నిర్మించిన సిమెంట్ రోడ్డు

మా గ్రామం చరిత్రలో నిలిచింది



100 బావులు, 100 దేవాలయాలతో తంగెడ గ్రామం చరిత్రకు సాక్ష్యంగా నిలిచింది. నాటి చరిత్రకు సమానంగా నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మా గ్రామంలో రూ.50.43 కోట్ల సంక్షేమం, అభివృద్ధితో అగ్రస్థానంలో నిలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పనితీరు పట్ల చాలా సంతోషంగా ఉన్నారు. దళిత సామాజికవర్గానికి చెందిన నేను సర్పంచ్‌గా ఉంటూ ఇంత అభివృద్ధిని చేసి చూపించటం సంతోషంగా ఉంది. – కొత్తపల్లి కాశయ్య, సర్పంచ్, తంగెడ

సంక్షేమ పథకాలు ప్రతి గడపకు వచ్చాయి..



సంక్షేమ పథకాలు మా గ్రామంలో ప్రతి ఇంటి వచ్చాయి. జగన్ చెప్పినట్లు మా గ్రామంలో కులం, పార్టీలు చూడకుండా అర్హులకు అందేలా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ పథకాలు అందరికీ రావటంతో మళ్లీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. ఈ ప్రభుత్వం మళ్లీ వస్తేనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని మేమంతా భావిస్తున్నాం.
– బీరవల్లి శౌర్రెడ్డి, తంగెడ

అభివృద్ధి..సంక్షేమంలో అగ్రస్థానంలో మా గ్రామం ఉంది



అభివృద్ధి..సంక్షేమ పథకాల అమలులో మా గ్రామం ముందంజలో ఉంది. గత ప్రభుత్వం పనితీరుకి..వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనితీరుకి చాలా వ్యత్యాసం ఉంది. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మా గ్రామానికి చెప్పినవన్నీ చేశారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరిగింది. మా గ్రామంలో ఎక్కువ అభివృద్ధి జరగటం చాలా సంతోషంగా ఉంది. – దేవళ్ల వీరాస్వామి, తంగెడ

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

గురజాల : ఈ నెల 3వ తేదీన జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యులు ఎల్.పద్మావతి, బిందుమాధవి, బాలాజీలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురజాల నగర పంచాయతీలో 2,182 మంది 5 సంవత్సరాల లోపు చిన్నారులు ఉండగా వారికి పోలియో చుక్కలు వేయడానికి 10 కేంద్రాలతో పాటు ఒక మొబైల్ వాహనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మాడుగుల పీహెచ్‌సీ పరిధిలో 2,150 మంది చిన్నారులకు గాను 17 బూత్‌లు ఒక మొబైల్ వాహనం అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు.

పిడుగురాళ్ల: ఈ నెల 3వ తేదీన జరుగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని పిడుగురాళ్ల వైద్యురాలు ప్రభావతి శుక్రవారం తెలిపారు. 5 సంవత్సరాల లోపు 3,084 మంది చిన్నారులు ఉండగా వారికి పోలియో చుక్కలు వేయడానికి 15 కేంద్రాలతో పాటు ఒక మొబైల్ వాహనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని చిన్నారుల తలిదండ్రులు సద్వినియోగించుకోవాలని కోరారు.

పోలియో చుక్కల పోస్టర్లు ఆవిష్కరణ

రెంటచింతల: మార్చి 3న జరటనున్న పోలియో చుక్కల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో కలిసి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 3,624 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నట్లు గుర్తించామన్నారు. గ్రామాలలో పలు ప్రధాన సెంటర్లలో మార్చి 3న ఏర్పాటు చేసే పోలియో చుక్కల శిబిరాలలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. అలాగే గ్రామాలలో ఓ మొబైల్ టీం కూడా తిరుగుతూ పనులు చేస్తున్న కూలీల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. దేశంలో పోలియో లేకుండా సమూలంగా నిర్మూలించడంలో భాగంగా జాతీయ కార్యక్రమంగా తలపెట్టిన ఈ పోలియో చుక్కల కార్యక్రమం ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.కోటేశ్వరరావు, ఆరోగ్య, ఆశా కార్యక్తలు పాల్గొన్నారు.



పోలియో చుక్కల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీరామ్

పల్స్ పోలియో విజయవంతం చేద్దాం

వెల్దుర్తి: జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీ ఆదివారం ఉదయం నుంచి నిర్వహించనున్నట్లు డాక్టర్ శ్రీరామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు పీహెచ్‌సీ ఆవరణలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2,083 చిన్నారులున్నట్లు పేర్కొన్నారు. వీరిలో ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ సర్వే చేసి పోలియో చుక్కలు వేయాలన్నారు. ఆదివారం కేటాయించిన చోట్ల క్యాంపులలో చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ పీఆర్కే



కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో జరుగుతున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తిరునాళ్లలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతులు ప్రభుత్వ విప్ పీఆర్కేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రిఅల్లయ్య, గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పంగులూరి చినవెంకటనర్సయ్య, సర్పంచ్ రమణకొండలు, మాజీ ఎంపీటీసీ ఓగూరి రామయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మిఆంజనేయులు, ఎంపీటీసీ అనంత రామయ్య, పార్టీ నాయకులు చిరుమామిళ్ల శ్రీకాంత్, చిరుమామిళ్ల బుచ్చెయ్య, ఐరికెదిండ్ల లాజర్, కూరాకుల మల్లిఖార్జున, కాట శ్రీను, మౌలాలి, ఎలీషా తదితరులు పీఆర్కేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పొట్టిశ్రీరాముల కాలనీలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

రేపు బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం

సత్తెనపల్లి: పట్టణంలోని సత్య ధ్యానమందిర ఆవరణలో ఈ నెల 3న సాయంత్రం 3 గంటలకు సత్తెనపల్లి నియోజకవర్గ స్థాయిలో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకుడు గణపవరపు రంగారావు శుక్రవారం తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని బ్రాహ్మణ మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు అభిమానులు ఆత్మీయ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

బొల్లంకొండ: వేసవి నేపథ్యంలో దాహార్తి కోసం అడవుల నుంచి బయటకు వస్తున్న జీవుల పట్ల ప్రతి ఒక్కరూ సహృదయంతో ఉండాలని పాపాయపాలెం సెక్షన్ డీఆర్‌వో రమణయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో గ్రామస్తులకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. అటవీ జంతువులను వేటాడేందుకు అడవులలో ఉచ్చులు పెట్టడం, విద్యుత్ తీగలు అమర్చడం వంటి చర్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అడవులలో చెట్లను నరికి ఆక్రమణలు చేయడం, అడవులకు నిప్పు పెట్టడం వంటివి చట్టరీత్యా నేరమని తెలిపారు. తద్వారా వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. అదే విధంగా అటవీ ప్రాంతాలలో రంగు రాళ్ల కోసం, గుప్త నిధుల తవ్వకాలు చేసేందుకు వస్తున్నారని, వాటికోసం ఎవరూ అటవీ ప్రాంతాలకు రావద్దని అన్నారు. అందరూ అటవీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవో కృష్ణమూర్తి, సర్పంచ్ దేసు మల్లేశ్వరి బ్రహ్మం, ఎంపీటీసీ చిట్టెంశెట్టి శివనాగమణి, భద్రయ్య పాల్గొన్నారు.

ఆదర్శపాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నకరికల్లు: మండలంలోని దేచవరం గ్రామంలో గల ఆదర్శపాఠశాలలో ఆరోతరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.వేళాంగిణి మేరీ శుక్రవారం తెలిపారు. మార్చి 3వ తేదీ నుంచి 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 21న ఆయా పాఠశాలల్లో నిర్వహించబడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలు రూ.75, బీసీ, ఓసీలు రూ.150 దరఖాస్తు ఫీజు చెల్లించాలని అన్నారు. పూర్తి వివరాలకు ఏపీఎంఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో గానీ పాఠశాలలో గానీ సంప్రదించాలని సూచించారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



పట్టాలపై పడి ఉన్న మృతదేహం

సత్తెనపల్లి: రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని సుమారు 45 సంవత్సరాలు వయస్సు కలిగి తెల్లచొక్కా, లుంగీ ధరించి ఉన్నాడు. విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న 12703 ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సుమారు ఉదయం 9.07 గంటలకు సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌లో ఆగింది. వందేభారత్ రైలు వస్తుండటంతో క్రాసింగ్‌లో భాగంగా ఫలక్‌నుమా ఆగింది. ఈ క్రమంలో ఆగి ఉన్న రైలు కిందకు వెళ్లగా ఒక్కసారిగా రైలు కదలడంతో నడుముపైగా రైలు వెళ్లి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేక ప్రమాదవ శాత్తు జరిగిందా అనేది విచారణలో తేలాల్సి ఉంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుడి వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలి

ప్రభుత్వ విప్ పీఆర్కే

జెట్టిపాలెం(రెంటచింతల): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి అంకితభావంతో కృషిచేయాలని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జెట్టిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌గా దావులూరి నాగమ్మ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాన్య కార్యకర్తలను కూడా గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీ వరకు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందన్నారు. గ్రామ నాయకుల మధ్య చిన్న చిన్న అపార్థాలు ఉన్నా వాటిని పెద్ద మనస్సుతో పరిష్కరించుకుని 2024లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డికి అండగా ఉండి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో బడుగు బలహీన వర్గాలకు ఏ ముఖ్యమంత్రి చేయని మేలు సీఎం జగన్ చేసి వారి ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. ముందుగా నాగమ్మతో గ్రామ కార్యదర్శి బాలు నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ నాగమ్మను పీఆర్కే, పార్టీ నేతలు, కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ, మాజీ సర్పంచ్‌లు దావులూరి ఉదయకుమారి రమేష్, శీలం అంజయ్య, మేకపోతుల బూరెడ్డి, నాయకులు మేకపోతుల శివారెడ్డి, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ పీఆర్కే సమక్షంలో జెట్టిపాలెం సర్పంచ్‌గా బాధ్యతలు చేపడుతున్న నాగమ్మ

భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రభుత్వ విప్ పీఆర్కే

రెంటచింతల: మహాశివరాత్రి పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రం గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో స్వామివారి దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించేందుకు అధికారులందరూ సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి వాల్‌పోస్టర్లను ఆయన దేవస్థానం చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, పార్టీనేతలతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. మహాశివరాత్రి పర్వదినం రోజున దేవస్థానంలో నిర్వహించే ఉత్సవాలు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసినప్పుడే భక్తులు సంతోషంగా దైవదర్శనం చేసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో బుర్రి నెమిలిరెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ, మండల జేసీఎస్ కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, పార్టీ నేతలు గొట్టం భాస్కర్‌రెడ్డి, గుండా కిశోర్, అధికారులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, దేవస్థానం చైర్మన్ బ్రహ్మారెడ్డి

ముమ్మరంగా పింఛన్ల పంపిణీ



పింఛన్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు, వలంటీర్లు



దాచేపల్లిలో పింఛన్ నగదు లబ్ధిదారులకు అందజేస్తున్న దృశ్యం

పిడుగురాళ్ల: పట్టణంలోని 33 వార్డుల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలా నిర్వహించారు. పట్టణంలోని 17 సచివాలయాల పరిధిలో 6,857 మంది పింఛన్ పొందుతున్నారు. వీరందరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2,07,32,000 అందిస్తోంది. మొదటి రోజునే పింఛన్ పంపిణీ సూమారు 90 శాతం పూర్తి చేశారు. కార్యక్రమంలో పట్టణంలోని 33 వార్డుల్లోని కౌన్సిలర్లు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

89 శాతం పింఛన్ పంపిణీ

దాచేపల్లి : పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. నగర పంచాయతీతో పాటు గ్రామాల్లో 10,346 పింఛన్లు ఉండగా మొదటి రోజే 89 శాతం పింఛన్ నగదును లబ్ధిదారులకు వలంటీర్లు పంపిణీ చేశారు. నగర పంచాయతీలో చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, గ్రామాల్లో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పింఛన్ నగదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానంతో మానవాభివృద్ధి

చిలకలూరిపేటటౌన్: విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పెంపొందించుకొని మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షుడు కాపు వెంకట్రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రోటరీ కార్యాలయంలో జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించారు. శాస్త్రీయ విజ్ఞానం అలవర్చుకోవడం ద్వారా మానవాభివృద్ధికి పాటుపడవచ్చన్నారు. ముందుగా విశ్రాంత సైన్స్ ఉపాధ్యాయుడు గుగ్గిలం వీర రాఘవును సన్మానించారు. అనంతరం విద్యార్థులకు మానవ అభ్యుదయంలో శాస్త్రీయ విజ్ఞానం పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగులపాటి చంద్రశేఖర రావు, ఆళ్ల వేమనరెడ్డి, తోటకూర వెంకటనారాయణ, గళ్లా సాంబశివరావు, కందిమళ్ల సాంబశివరావు, తియ్యగూర యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న సభ్యులు

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన వార్షికోత్సవం

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని కొండమెట్ల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పదవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థాన భక్త బృందం ఆధ్వర్యంలో స్థానిక శివయ్య స్థూపం సెంటర్‌లో ప్రత్యేక హోమాలు, అన్న సంతర్పణ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువనేత బొల్లా గిరిబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. దేవస్థాన కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ రాజుకు అవార్డు ప్రదానం

నరసరావుపేట ఈస్ట్: శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ బీఎస్ఆర్కే రాజుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్‌సీసీ కమాండేషన్ కార్డ్ అవార్డు లభించింది. సికింద్రాబాద్‌లోని ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ వీఎం రెడ్డి చేతుల మీదుగా మేజర్ రాజు అవార్డు అందుకున్నారు. కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్‌గా మేజర్ రాజు అందించిన సేవలకు గాను అవార్డు లభించటంపై కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్త, ప్రిన్సిపల్ డాక్టర్ సోము మల్లయ్య, అధ్యాపకులు అభినందించారు.